



లోకానికి తెలుసు—దయామయులకి రుక్మిణితో రహస్య సంబంధం ఉందీ అని. అయినా పట్నంలో బడా వ్యాపారులెవ్వరూ కానీ, షావుకార్లు ఒక్కరూ కానీ 'స్వామీ, మీరా ఇలా చెయ్యాల్సింది,' అని పల్లెత్తు ప్రశ్న అడగలేదు.

దయామయుల వారి అనాదివ మాహాత్మ్యానికి వీసమెత్తు ఆటంకం కూడా కలగలేదు సరికదా, ఇంకా దర్జాగానే సాగుతూంది.

అంగడిపూజలయినా, అమ్మాయి పెళ్ళయినా, అర్ధాంగి సీమంత మహోత్సవమైనా, ఎవరింట్లో ఎక్కడైనా సరే దయామయుల వారికే ప్రాధాన్యం. పుణ్యాహవాచనం మొదలు క్రతు హోమ దీక్షలూ, విగ్రహ ప్రతిష్టలూ, శంకుస్థాపనలూ అన్నిటికి వారూ, చేయీ కలవాల్సిందే.

దయామయులంటే మరెవరూ లేరా పట్నంలో?

ఉన్నారు. అయినా దయామయుల వారి హస్తవాసీ, వాక్శుద్ధీ ఇతరుల్లో అవుపించినట్లు లేదు షావుకార్లకి.

దయామయుల ప్రవర్తన షావుకార్లకు లోపంగా అవుపించలేదు. 'మహలావేశ్యే' అని సరిపెట్టుకొన్నట్టులా ఉంది.

రుక్మిణి! విధవరాలు! పెద్ద పెద్ద బ్రాహ్మణ ఆఫీసర్లు, లాయర్లు వగైరాల ఇళ్ళలో నీళ్ళు మోసే ఆవిడ. అడపాదడపా వంటలకీ వెళుతూంటుంది.

అందమా? ఎదుగుతున్న కొత్త మొల్క. ఎదకుపో ఎక్కడో కాపీనతకుంటూ కనిపిస్తుంది. ఏం చూశాడో ఆమెలో దయామయులు? జనం గుస గుసలు పోక పోలేదు.

దబ్బపండు ఛాయ! పచ్చగా, బాజాగా అవుపిస్తూంటుంది. నోరు విప్పితే విప్పిందేమోగా

సౌజన్యవీణే మీటినట్లుంటుంది. పలకరిస్తే చాలు వుండు మందహాసం! మౌనంగా ఉన్న ముఖంలో ప్రశాంతత! బతుకు ఎంత దుర్భరంగా సాగుతోంది? సమాజం ఎలాంటి చూపుల్తో, హేళనలతో తనను వెక్కిరిస్తూంది అన్న బెంగగా అసంతృప్తి కనబడదు. తృప్తి, సంతోషం రుక్మిణి కళ్ళలో కొట్టవచ్చినట్లు అవుపిస్తాయి.

అయితే ఇవే [illegible] ఆభరణాలయా?

రుక్మిణి వయస్సు ముప్పై దాకా ఉంటుంది. చదువులు [illegible] ఉన్నవాళ్ళు సంబంధ వే మా?

విధి అనేదే ఉందనుకుంటే వీరిద్దరికీ లంకె కుదిర్చే కారణం కల్పించినవే అవాలి. [illegible] భార్య సీతమ్మ నిత్యరోగి. కనీసం కాఫీ చేసి పెట్టాలంటే కావడ రాగంలో ప్రాణాల్ని తీస్తుంది. ఇక వంట


# కొన్నిపూలు నిరంతరం సౌరభాన్ని వెదజల్లుతూనే ఉంటాయి...
# అలాగే మీరూ ఎక్సోటికా తో




అతని మనసులో మీ స్మృతులు చిరకాలం నడయాడుతుంటాయి...పూలసువాసనల్లో మీరే అతనికి గుర్తువస్తారు...మీరలా వెళ్ళిన తర్వాత కూడా మీ గుసగుసలు గుర్తుండేందుకే మరి ఎక్సోటికా...

**ఎక్సోటికా** టాల్క్

**లక్మే**—సౌందర్యాన్నితీర్చిదిద్దేవారు

లక్మే

daCunha/LE-8-TL

చెయ్యాలంటే! చయనులవారి మనస్సుకి శాంతి కావాలంటే? అంతా హుష్‌కాకీ!

వెళ్ళిపోయిందంటాను. ...

చయనులింట్లో నీళ్ళకీ, వంటకీ కుదిరింది రుక్మిణి.

మొదట్లో పరిచారికలాగే ప్రారంభమైన స్నేహం చివరకు చీకటి సంబంధానికి దారితీసింది.

సీతమ్మకి అంతా తెలుసు. అయినా తన వల్లేం సాధ్యమౌతుంది కనుక అయినా ఏం? పోనీలే అనుకొంది.

అయినా ఆడబుద్ధి పూర్తిగా పోలేదేమో. అసహనం నానాటికీ పెరిగిపోతుంది. లేనిపోని అపార్థాలూ అనర్థాలూ ఇంట్లో పెరిగిపోయాయి.

ఒకరోజు రుక్మిణి సీతమ్మనే చేయి చేసుకొంది.

చయనులవారు చూస్తూ వూరుకున్నారు.

సీతమ్మ ఆవేశం కట్టలు తెగి చయనుల మీద దూకింది.

'తప్పంతా నీదే!' అని సీతమ్మనే దండించి వెళ్ళిపోయాడు.

లోకానికంతా తెలిసిపోయింది.

చయనుల వారు శ్రీనివాసనగర్‌లో కొత్తింట్లో రుక్మిణితోనే కాపురం పెట్టాడని. సీతమ్మ పాతింట్లోనే ఉండిపోయింది.

సీతమ్మ ఒక్కతే ఉండిపోయింది.

నిత్యాగ్ని సీతమ్మ ఉన్న పాతింట్లో బాడుగది. కొత్తింట్లో దానికి స్థానం లేదు.

లోకానికిదంతా తెలుసు.

అయినా చయనుల వారితో 'స్వామీ! అన్నీ తెలిసిన మీరే...' అన్నైనా ఎవరూ అనగలేదు. 'స్వామీ! అమ్మగారెలా గతెలా స్వామీ?' అని నోరెత్తి అడగలేదు.

చయనుల వారు లేనిదే అసలు 'మహోన్నతలు' జరగటం లేదు. చయనుల వారిప్పుడు స్కూటర్ కొన్నారు.

అడపా దడపా రుక్మిణితో స్కూటర్ మీద రెండో సినిమాకి వెళ్ళి వస్తుంటాడు.

'స్వామంటే చయనులవారేరా, ఉండాల్సిన వారు, అగ్నిరాముడూ', లోకం చయనుల వారికి బిరుదు లిచ్చేస్తూనే ఉంది.

సీతమ్మ మంగళవారాలూ, శుక్రవారాలూ, పండుగ పర్వదినాలూ కొన్ని గొప్పవారిళ్ళకూ వస్తూ ఏర్పాటు చేసుకొంది. ముత్తైదువగా ఆమె కాళ్ళకి పసుపురాచి తాంబూలమూ దక్షిణా వాళ్ళిస్తే, ఆదానితో దానాలని ఇంత బత్తెం సంపాదించుకొని ఏకాకి జీవితం అలానే వెళ్ళబుచ్చ సాగింది.

భర్త ఎందుకు వదిలాడని ఈవిడ నెవరూ అడుగలేదు.

నా భర్త ఇలాంటి వాడైనందుకు, నా కిలాంటి బ్రతుకు ప్రాప్తమైందని సీతమ్మ ఎవరితో ఏనాడూ అనలేదు.

వాళ్ళెవరూ ఆమెని దేవుని పూసెత్తనందుకీవిడ ఆశ్చర్యపోయింది. ఈవిడ సహనానికి వాళ్ళ నోళ్ళు తెరిచారు.

పొద్దుపోని ఇరుగు, పొరుగు ఆడంగులు సీతమ్మ బ్రతుకు పిడకలు ఖండిస్తూ అంటూ 'కర్మ' సంగతులు ప్రస్తావించారు.

'సహనం సహార్తి భరించిన భారత నారి సీతమ్మ



మనసులో మనసు

చిత్రం: కె. శివరామకృష్ణ ప్రసాద్ (పర్చూరు)...

అవేవీ తనకు కాబట్టేవంటి. తన మనస్సుకో దృఢ నిశ్చయమౌతుంది. దాన్నే జీవితాంతం ఆచరించ దలచుకొంది.

సాగాదేం చేసినా నోరెత్తని లోకం సీతమ్మ దృఢ నిశ్చయానికి పలువిధాల అర్థాలు కల్పించి పనిగట్టి కొని ప్రచారం చేశారు.

కాని వారి ప్రచారానికి తగిన ఫలితమేమీ అవు పళ్ళేదు లోకానికి. సీతమ్మ జీవితంలో మార్పు లేదు.

ఆమె రోగంతో ఆయాసపడుతూనే ఉన్నా.. అంటుపళ్ళు, పాలతోనే దేహాన్ని కదిలిస్తున్నా, మంగళ, శుక్రవారాల యాత్ర మాత్రం మానలేదు.

దగ్గితే నెత్తురు పడుతోంది సీతమ్మకి.

తెలిసిన డాక్టరుకి చూపిస్తే కేన్సర్ అన్నాడు. 'విశ్రాంతి కావాలి' అన్నాడు.

అయినా జీవన సమరం మానలేదు సీతమ్మ.

చయనుల వారితో డాక్టరే చెప్పాడు.

ఒక్కక్షణం చయనుల వారి హృదయంలో ఏ మూలో మానవత్వం కదిలిన తీరు కనబడ్డా రుక్మిణి తిరస్కారంతో అదీ మాయమైంది. వస్తే పీడాపోతుంది అనుకున్నాడు.

లోకానికిదీ తెలుసు. సీతమ్మకి కేన్సరని చయనులకి తెలిసీ వూరుకున్నాడని. అయినా లోకమూ నోరెత్తక వూరుకుంది.

చయనుల వారు రెండస్థుల భవంతి కొత్తగా కట్టించారు.

శుభముహూర్తం నిశ్చయమైంది ప్రవేశానికి.

నూతన గృహ ప్రవేశ మహోత్సవానికి నగరంలో పెద్దలంతా హాజరయ్యారు. శుభ ఘడియలు దగ్గిరి కొస్తున్నాయి.

లోకమంతా దిగ్భ్రమ చెంది గుండె లాగిన జనంతో నిండిపోయింది ఒక్కక్షణం.

నూతన భవనం హాలులో యజ్ఞ వేదికలో చిటపటలాడుతూ, సన్నని పొగ రాలేస్తూనే ఉన్నాయి. వేరే పురోహితులు కలాపం నిర్వహిస్తున్నారు.

ఉన్నట్లుండి చయనులు పక్కకి వాలారు.

రుక్మిణి ఆయన మీద పడి గొల్లుమంది.

అందరూ లోనికి పరుగెత్తారు. డాక్టరు చేయి చూసి 'సీరియస్ హార్ట్ ఎటాక్ డెడ్' అంటూ ప్రకటించారు.

చయనుల వారు ఇక లేరు.

మెళ్ళో తాళిలేదు, కనుక తీసే పన్లేదు రుక్మిణికి.

నూతన భవంతి యజమానురాలు వంట రుక్మిణి.

చయనుల యావదాస్తికి వారసురాలు నీళ్ళ రుక్మిణి.

అదృష్టం వరించిన అభాగ్యురాలు మోసకన్ను రుక్మిణి.

లోకమంతా 'రుక్మిణి'ని పొగిడింది.

మరునాడు శుక్రవారం.

సీతమ్మ యథాతథంగా ముత్తైదువుగా వస్తున్న ఇళ్ళకు వెళ్ళింది.

లోకం ముక్కున వేలేసుకుంది.

"ఏం విడ్డూరమమ్మా ఇది? అయ్యవారు పోయారు కదా నీవు విధవరాలివి. ఇంక తాళి బొట్టు, గాజులూ ఏమిటి? ఈ ముత్తైదువలా రావటమేమిటి?" అంటూ విరుచుకు పడింది.

సీతమ్మలో ఆవేశం మంచుమూరు కట్టలు తెంచుకు దూకింది.

"ఛీ మీదీ ఆడబతుకా? ఇదీ సమాజమేనా? అన్నీ తెలిసిన బ్రాహ్మడు — నాకు అగ్నిసాక్షిగా నా మెడలో తాళికట్టాడు. నాకే అన్యాయం చేస్తుంటే విధవని, వెంటేసుకు పోయి, ఆస్తీ, ఐశ్వర్యమూ దానికే తగిలేసి, కేన్సర్‌తో చిక్కి శల్యమైన నన్నొక సారైనా, ఒక మాటైనా పలకరించకుండా, దానితోనే కులుకుతుంటే, ఇదేం అన్యాయమని ఒక్కమాట మీలో ఒక్కరనలేదే? ఆనాడేమైంది మీ నోరు?

నేను భర్యనే కాదని తలచిన మగాడు. నాకు భర్తెలా అవుతాడు. కేవలం ఈ మెడలో మంగళ సూత్రం కట్టినంత మాత్రాన మగాడికి అన్నివిధాలా ఆడది అంకితమైపోయినట్లేనా? వాడి సుఖాలు మాత్రం వద్దు, వాడి కష్టాలు మాత్రం పంచు కోవాలనా ఈ తాళిబొట్టు అర్థం?

తాళిగట్టిన మగాడు ఇది నా భార్య, దీనికి అన్యాయం చేయకూడదనుకోకుండా, ఆడదాన్ని దాని ఖర్మానికి దాన్ని వదలి వాడి దారి వాడు చూసుకుంటే, వాడు చస్తేనే ఈ భారతనారి మాంగల్యం మంట కలిసినట్లా? మీరంతా దీనికి తందాన పాడతారా?

రేపొద్దున మీ భర్తలూ మీ కిలాంటి అన్యాయమే చేస్తే మీరగారుకుంటారా? ధనబలం బంధుబలం ఉంది కనుక మీరేమైనా చేయగల్గుతారు. మరి నాలాంటి పేద, యాచక స్త్రీలెందరిలా ఈ సమాజంలో అన్యాయాల పాలవుతున్నాం ఒక్కనాడైనా ఆలోచించారా?

ఏనాడైతే నా భర్త నన్ను కాదని, నా జీవితంతో అతనికి సంబంధం లేదని పోయాడో, నిజంగా ఆనాడే నేను మగడు లేని దాన్ని. ఈనాడూ లేనిదాన్నే. ఆనాడు నేను ముత్తైదువనై ఈనాడు కాకుండా

శాపోతాను చెప్పండి? ఉండీ లేనినాడు, లేకా లేని నాడూ రెండూ ఒకటికాదా?

జరిగిన అన్యాయాలు మీకు కాబట్టవు. కాని అర్థంలేనీ ఆచారాలు పట్టుకు ప్రాకులాడుతారు. అంతే ఇలా మనజాతున్నంత కాలము, ఆడబ్రతుకింతే గుర్తుంచుకోండి

మీరొప్పుకొన్నా, ఒప్పుకోకపోయినా నేను నిత్య స్త్రీనే సువాసినినే. భర్త ఉంటే ఒక బ్రతుకూ, లేకుంటే మరో బతుకూ అనే ఆడ బ్రతుకుంకి అర్థమేలేదు.

నా బ్రతుక్కి ఒక అర్థముంది, నా బ్రతుక్కి ఒక కథ ఉంది. ఈ కథ ఈ వ్యథ ఈ సమాజానికి కావాలినాలా బ్రతకాలి దెబ్బతిన్న స్త్రీ జాతి. అందుకే ఇక్కడ కాకున్నా ఇంకో చోటైనా నేను 'సుమంగళి'గానే బతుకుతాను."

అంటూ సీతమ్మ ఆయాసపడుతూనే అయినా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగిపోయింది, సగర్వంగా తలెత్తుకొని.

*

